PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక


ఆదివారం 30-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 89 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# మన సుదర్శన చక్రం..

## శత్రువులను నాశనం చేస్తుంది: ఉడుపిలో ప్రధాని మోదీ






- నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు.
- కర్ణాటకలోని ఉడుపిలో ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు.
- శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవని, అవి జాతీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు.
- 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే.
- మహిళల రక్షణపై కృష్ణుడి సందేశమే రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం.
- శాంతి కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత బోధిస్తుంది.

నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.
"గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు.

**భారత్ వైపు అగ్రదేశాల చూపు**

"గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. పేజి 2లో

## ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

### అల్-ఫలాకు డాక్టర్ షాహిన్



## 'బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్'



దిల్లీ: ప్రపంచంలో అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ ఒకటి. పెద్ద మొత్తంలో బంగారం మన దేశంలో ఉన్నా.. దీని ధర నిర్ణయించే అధికారం మాత్రం లేదు. భవిష్యత్తులో మాత్రం ప్రపంచ గోల్డ్ మార్కెట్‌లో ధరలు నిర్ణయించే దేశంగా భారత్ ఎదగనుందని,

పేజి 2లో

## అమరావతి రెండోదశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం

విజయవాడ: అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకుంఠపురం, పెదమద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి, వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేపట్టనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు మంత్రి వర్గ సమావేశం జరిగింది.
అజెండాలోని 26 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం



- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించడం మూమూలు విషయం కాదు
- రాజధ్నానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

పేజి 2లో

## రైతుల త్యాగం.. అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

పేజి 2లో



# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

## డిసెంబరు 1 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన: డిసెంబర్ 1 నుంచి 9 వరకు.
- పర్యటన ఉద్దేశం: అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.
- పరిమితి: పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కారణంగా పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం.

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 9 వరకు జిల్లాల్లో పర్యటించనున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం ఈ పర్యటనలు చేయనున్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో సీఎం పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ ఒకటో తేదీన మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో సీఎం పర్యటిస్తారని తెలిపారు. డిసెంబర్ 9లోపు ఏడు రోజులపాటు సీఎం జిల్లాల పర్యటన ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. మరో నాలుగు రోజులు ఆదిలాబాద్, నర్సంపేట, దేవరకొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించే అవకాశముందని తెలుస్తోంది.



**నిర్ణీత పర్యటనలు (తొలి 3 రోజులు):**

- డిసెంబర్ 1: మహబూబ్ నగర్ జిల్లా మక్తల్.
- డిసెంబర్ 2: ఖమ్మం జిల్లా కొత్తగూడెం.
- డిసెంబర్ 3: కరీంనగర్ జిల్లా హుస్నాబాద్.

# విద్యార్థులకు కల్తీ ఆహారం..


## ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులు ఏమయ్యాయి?
- రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్నిసార్లు సమీక్షలు చేశారు?
- విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారు?




హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. విద్యాశాఖపై ఇక నుంచి తానే సమీక్షలు చేస్తానని, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులేమయ్యాయని ప్రశ్నించారు.

## హెచ్ఎండీఏ వేలం.. కోకాపేటలో ఎకరం రూ.151.25 కోట్లు



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి.

## వేధింపులు తాళలేక.. భర్తను అంతమొందించిన భార్య



ఘట్‌కేసర్ (హైదరాబాద్): రోజూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్న భర్తను.. భార్య అంతమొందించింది. కుమారుడు, మరొకరితో కలిసి మెడకు టవల్ బిగించి హత్య చేసిన ఘటన మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ దేవేందర్‌నగర్‌కు చెందిన బండారు అంజయ్య (55) ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్.

## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం
కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన అధికార పార్టీ
బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శ



# సంపాదకీయం

## బంధమా బతుకా దాంపత్యంలో ఏది ముఖ్యం

ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఒక తీర్పు హిందూ మహిళలకు భారత రాజ్యాంగ నీతి పూర్తిగా వర్తించే స్థితి ఇంకా ఏర్పడలేదని చాటుతున్నది. వివాహబంధంలో ఉండగా భర్త నుంచి విడిపోయి వేరొక పురుషునితో సహజీవనం చేస్తున్న మహిళకు ఆ మాజీ భర్త నుంచి, అతడి తరపు పోలీసు జోక్యం నుంచి రక్షణ కల్పించడానికి తిరస్కరిస్తూ నవంబర్ 15న ప్రయాగ్‌రాజ్ హైకోర్టు తీర్పు చెప్పింది. పురుషాధిక్య ఆధిపత్య భావజాల స్ఫూర్తితో రూపొందిన 1955 నాటి హిందూ వివాహ చట్టాన్ని ఉల్లంఘించడం సాధ్యం కాదని ఈ తీర్పు అర్థం. భర్తల దుర్మార్గం నుంచి రక్షణ కోసం, వైవాహిక 'జైలు' నుంచి తప్పించుకొని పారిపోయేవారిని మెడపట్టుకొని తిరిగి ఆ జైలుకే పంపించడం మానవీయమా?

"వర్గానికి వర్గానికి మధ్య, స్త్రీ పురుషుల మధ్య (జెండర్ల మధ్య) అసమానత హిందూ సమాజం ఆత్మ. దానిని విడిచిపెట్టి ఆర్థిక సమస్యలకు సంబంధించిన చట్టాలు చేసుకొంటూపోవడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే. పేడకుప్ప పైన మేడ కట్టడమే," అని అంబేద్కర్ తన హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ తిరస్కరించినప్పుడు మంత్రి పదవి నుంచి తప్పుకొంటూ సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. మహిళను విముక్తం చేయడమన్న తన లక్ష్యం నెరవేరనందుకు నిరసనగానే అంబేద్కర్ రాజీనామా చేశారు.

సంప్రదాయ హిందూ సమాజంలో మహిళది రెండవ స్థాయి పౌరసత్వమే. దాని నిర్మాణం ప్రకారం ఆమె బతుకు ఆశయం పురుషుడి అడుగులకు మడుగులొత్తడమే. మన దేశాన్ని ఇప్పుడు పరిపాలిస్తున్న శక్తుల గురువైన ఆరెస్సెస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ చెప్పిన ధర్మ సూత్రమూ ఇదే. భర్తకు సేవ చేయడమే భార్య పని అని 2013 జనవరిలో ఆయన స్పష్టంగా చెప్పారు. పురుషునితో ఆమెకు గల సామాజిక ఒప్పందం ప్రకారం ఆమె ఇంటి పనులకి పరిమితం కావాలి. పురుషుడు బయటి బాధ్యతలు చూసుకుంటూ ఉండాలి. ఇలా ఇంటి ఇంతిగా ఆమె అతడిని సంతృప్తిపరచడంలో విఫలమైన వెంటనే ఆమె పోషణ బాధ్యత నుంచి అతడు తప్పుకోవచ్చని, అక్కడితో భార్య భర్తల మధ్య సామాజిక కాంట్రాక్టు ముగిసిపోతుందని భగవత్ అభిప్రాయపడ్డారు. ఆడవారిపై లైంగిక అత్యాచారాలు దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో అరుదుగాను, పట్టణ ప్రాంతాలలో తరచుగానూ సంభవిస్తున్నాయని ఆయన అంతకు ముందు అన్నారు. అంటే సంప్రదాయ సమాజం గట్టిగా వేళ్ళూనుకుని ఉన్న గ్రామాల్లోనే మహిళ సురక్షితంగా బతుకుతున్నదని, ఆధునిక పురోగామి పట్టణ సమాజంలోనే ఆమెకు భద్రత కరువైందని ఆయన నొక్కి వక్కాణించారన్నమాట. పురాతన హిందూ సమాజం ఈ విలువలనే ఇప్పటికీ పాటిస్తున్నది. హిందూ వివాహచట్టంలోని 9వ సెక్షన్ ఈ పునాదుల పైనే నిర్మితమైంది.

భార్య, భర్త విడిపోయిన తర్వాత ఒకరిపై ఒకరు దాంపత్య హక్కుల పునరుద్ధరణను కోరుతూ కోర్టుకు వెళ్లే అవకాశాన్ని హిందూ వివాహ చట్టంలోని 9వ సెక్షన్ ఉభయులకూ కల్పిస్తున్నది. ఆయా పరిస్థితులను పరిశీలించి కోర్టు ఆ హక్కును పునరుద్ధరించవచ్చునని పేర్కొంటున్నది. వైవాహిక అక్రమ వర్తనకు పాల్పడి భాగస్వామికి దూరంగా బతుకుతుంటే అటువంటి భార్య లేదా భర్తపై తనకుగల లైంగికత సహా సంపూర్ణ దాంపత్య హక్కును తిరిగి కల్పించాలని కోరుతూ జిల్లా కోర్టుకు వెళ్లే హక్కును 9వ సెక్షన్ కల్పిస్తున్నది. ఇది నిజానికి భార్యా భర్తా సమానులన్న అభిప్రాయం నుంచి ఉత్పన్నమైనది. కానీ వాస్తవంలో ఇప్పటికీ భర్తది పైచేయి, భార్యది కింది చేయిగానే ఉన్నది. భర్తతో బాటు అతడి తల్లి, తండ్రి, సోదరులు, ఆడపడుచులు కూడా ఆమెపై పెత్తనాన్ని, హింసాయుతమైన అణచివేతను అమలు చేస్తున్నారు. అందుచేత భార్య తనకు దూరమైన తన భర్తను తిరిగి తన దగ్గరకు చేర్చుకొనేలా దాంపత్య హక్కు పునరుద్ధరణను అర్థించడానికి, అదే పనిని భర్త స్థానంలోని వ్యక్తి చేయడానికి చాలా తేడా ఉంది.

రాజ్యాంగం హామీ ఇస్తున్న వ్యక్తిగత, జీవన స్వేచ్ఛలు తిరుగులేనివి కావని, విడాకులు తీసుకోనందున ఆమెపై తన మాజీ భర్తకు ఇంకా హక్కు ఉంటుందని అలహాబాద్ తీర్పు స్పష్టం చేసింది. మహిళ తాను కోరుకొన్నట్టు వేరొకరితో ఉండాలీ అనుకొంటే భర్త నుంచి విడాకులు తీసుకోవాలని ఆ మహిళకు దిక్కు చూపింది. హిందూ వివాహ చట్టం 9వ సెక్షన్ మహిళకు శాపం వంటిదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎ.చౌదరి 1983 జూలైలో చలన చిత్ర నటి సరిత, వెంకటసుబ్బయ్య కేసులో తీర్పు ఇచ్చారు. ఈ సెక్షన్‌ను రద్దు చేస్తూ, ఇది జంటల వ్యక్తిగత గోప్యత హక్కును కాలరాస్తున్నదని, వివాహ బంధాన్ని కాపాడే నెపంతో పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నదని జస్టిస్ చౌదరి తన తీర్పులో స్పష్టం చేశారు. అయితే జస్టిస్ చౌదరి విప్లవాత్మక తీర్పును సుప్రీంకోర్టు ఆ తర్వాత రద్దు చేసింది. అప్పటి నుంచి వివిధ కోర్టులు వివాహిత మహిళలకు విషం వంటి ఈ 9వ సెక్షన్‌ను ఆమె చేత బలవంతంగా తాగిస్తున్నాయి.

పెళ్లి అనే వ్యవస్థను కాపాడాలని, భార్యాభర్తలు ఆ బంధానికి జీవిత కాలమంతా కట్టుబడి ఉండాలని 9వ సెక్షన్ కోరుతున్నది. కాని మహిళ అక్షరాస్యతలోనే కాదు విద్యాబుద్ధులు, ఆధునిక నిపుణతలలోనూ పురుషునితో సమానమైన స్థాయికి చేరుకొంటున్న వర్తమానంలో ఇష్టంలేని మగవానితో కలిసి కాపురం చేయవలసిన అగత్యాన్ని ఆమె ధైర్యంగా ఎదిరిస్తోంది. అసలు పెళ్లినే కాదని ఇష్టపూర్వక సహజీవనాన్ని సాగించే జంటల సంఖ్య పెరుగుతున్నది. చదువుకున్న, స్వతంత్ర వ్యక్తిత్వమూ చైతన్యమూ గల పలువురు స్త్రీలు సంప్రదాయ వివాహ వ్యవస్థను తృణీకరిస్తున్నారు. ఒంటరి జీవనాన్ని కోరుకొనే మహిళలు ఎక్కువవుతున్నారు. వివాహేతర సహజీవన బంధం అక్రమమైనది, న్యాయవిరుద్ధమైనది కాదని కూడా సుప్రీంకోర్టు నిర్ధారించింది.

## రైతుల త్యాగం.. అమరావతి

మొదటి పేజీ తరువాయి

దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు.15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

మొదటి పేజీ తరువాయి



రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటిది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫ్లై÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత.బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

మొదటి పేజీ తరువాయి

బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## హెచ్ఎండీఏ వేలం.. కోకాపేటలో ఎకరం రూ.151.25 కోట్లు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. లక్ష్మీనారాయణ కంపెనీ ప్లాట్ నంబరు 15లో 4.03 ఎకరాలు.. ఎకరం రూ.151.25 కోట్లు చొప్పున, గోద్రెజ్ ప్రాపర్టీస్ ప్లాట్ నంబరు 16లో 5.03 ఎకరాలు.. ఎకరం రూ.147.75కోట్ల చొప్పున దక్కించుకున్నాయి. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. ఈ లేఔట్ లో హెచ్ఎండీఏ ప్రారంభ ధర రూ.99కోట్లుగా నిర్ణయించింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలం ప్రక్రియ సాయంత్రం 6గంటల వరకు కొనసాగింది.

హైదరాబాద్ చరిత్రలోనే ఎకరా రికార్డు ధర పలికింది. ఎకరా ఏకంగా రూ.151.25 కోట్లకు వేలంలో అమ్ముడు పోవడంతో స్థిరాస్తి మార్కెట్‌కు ఊపునిచ్చే అంశమని చెబుతున్నారు.ఈనెల 24వ తేదీన నియోపోలిస్ లేఔట్‌లో జరిగిన వేలంలో 18వ ప్లాట్ లో ఎకరా భూమి రూ.137.25 కోట్లు పలికింది. నాలుగు రోజుల వ్యవధిలోనే మరోసారి నిర్వహించిన ఈ-వేలంలో అదే లేఔట్ లో ఎకరా ధర అధికంగా రూ.151.25 కోట్లు పలకడం గమనార్హం. నియోపోలిస్‌లోనే 19, 20 ప్లాట్లలో మరో 8 ఎకరాలకు పైగా భూములకు వేలం నిర్వహించేందుకు హెచ్ఎండీఏ ఏర్పాట్లు చేసింది. డిసెంబరు 3వ తేదీన రెండు ప్లాట్లలో ఉన్న మరో 8 ఎకరాలు వేలం వేయనున్నారు. తర్వాత డిసెంబరు 5న కోకాపేట్ గోల్డెన్ మైల్‌లో ఉన్న మరో 1.98 ఎకరాలు వేలంలో విక్రయించనున్నారు.

### హెచ్ఎండీఏ పరిధిలో పెరిగిన అనుమతులు..

భవనాల నిర్మాణం, లేఅవుట్ల కోసం హెచ్ఎండీఏకు వచ్చే దరఖాస్తుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే సంస్థకు రూ.వెయ్యి కోట్ల ఆదాయం సమకూరింది. కొత్త సంవత్సరంలో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్ జిల్లాల పరిధిలోని బైరాగిగూడ, చందానగర్, పుప్పాలగూడ, బాచుపల్లి, బౌరంపేట్, చెంగిచర్ల, సూరారం ప్రాంతాల్లో ఉన్న

# మన సుదర్శన చక్రం..

మొదటి పేజీ తరువాయి

మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది" అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం.

మోదీ అర్జునుడు..

అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

## ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్..

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ పేలుడు కేసు లో జాతీయ దర్యాప్తు సంస్థ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

### బహుభార్యాత్వానికి పదేళ్ల జైలు

ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాదన్నారు.

భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు.

## 'బంగారం ధరలు నిర్ణయించే స్థాయికి భారత్'

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సొంత గనుల నుంచి వచ్చే బంగారం కీలక భూమిక పోషిస్తుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. వచ్చే దశాబ్ద కాలంలో దేశ బంగారు అవసరాలను సుమారు 20 శాతం సొంత గనులే తీర్చనున్నాయని అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జెమ్స్ అండ్ జ్యువెలరీ కాన్ఫరెన్స్‌లో పలువురు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో గోల్డ్ మైనింగ్ కీలక భూమిక పోషించబోతోందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా రీజనల్ సీఈఓ సచిన్ జైన్ అన్నారు. దేశీయంగా గనుల తవ్వకం వల్ల ఇండియన్ గోల్డ్‌కు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు, ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు కూడా వస్తాయని చెప్పారు. దేశంలో గణనీయమైన బంగారు గనులు లేకపోవడం, గోల్డ్ బ్యాంకింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రైస్ టేకర్‌గా ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం లండన్ ఏఎం, పీఎం బెంచ్‌మార్క్ ధరలను అనుసరిస్తున్నామని చెప్పారు. ఆర్‌బీఐ, బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులతో రానున్న రోజుల్లో మనమే ధరలు నిర్ణయించే స్థాయికి చేరుకుంటామని సచిన్ జైన్ ధీమా వ్యక్తంచేశారు. వచ్చే రెండు మూడేళ్లలో భారత్ ప్రపంచ జ్యువెలరీ హబ్‌గా ఎదగనుందని అభిప్రాయపడ్డారు.

### ఆరు త్రైమాసికాల గరిష్ఠానికి జీడీపీ.. క్యూ2లో 8.2%

భారతీయుల దగ్గర సుమారు 25 వేల టన్నుల బంగారం ఉందని ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన నోవల్ జువెల్స్ సీఈఓ సందీప్ కోహ్లీ అన్నారు. ప్రభుత్వం వద్ద 800 టన్నుల బంగారం ఉందన్నారు. అదే స్విట్జర్లాండ్ ప్రభుత్వం వద్ద వెయ్యి టన్నులుంటే.. ప్రజల వద్ద 200 టన్నులు మాత్రమే ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్.. బంగారం ధరలను నిర్ణయించే స్థితిలో లేకపోవడం తనకు ఆశ్చర్యం కలిగిస్తోందని కోహ్లీ అన్నారు. అయితే ఖరీదైన కారు, స్మార్ట్‌ఫోన్ కొనుగోలు విషయంలో లేని ఆందోళన.. బంగారం విషయంలో మాత్రం ఉంటోందన్నారు. ఆన్‌లైన్‌లో పోల్చుకునే సౌలభ్యం లేకపోవడమే కారణమని చెప్పారు.

బంగారం ధరలు నిర్ణయించడంలో ప్రపంచ స్థాయికి ఎదగాలంటే సోర్సింగ్, మార్కెటింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత అవసరమని ఎంఎంటీసీ పీఏఎంపీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ గుహ అన్నారు. బీఐఎస్ అందిస్తున్న హాల్‌మార్కింగ్‌ను కొనియాడుతూనే మరింత మెరుగైన విధానాలు అవసరమని అభిప్రాయపడ్డారు. 2012-13 ఆర్‌బీఐ విధించిన నిబంధన వల్ల 24 క్యారెట్ బులియన్ ఎగుమతిపై నిషేధం ఎదుర్కొంటున్నామని చెప్పారు. గ్లోబల్ ఎక్స్ఛేంజీలో భారతీయ బులియన్ సరఫరా చేయాలంటే ఈ నిబంధనపై ఒకసారి పునరాలోచన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు కల్తీ ఆహారం..

### ఎంత మందిని జైలుకు పంపారు?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



రెండేళ్లుగా తన వద్దే ఉన్న విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎన్ని సార్లు సమీక్షలు చేశారు? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలకు విలువ లేదు, ఆచరణకు దిక్కులేదని విమర్శించారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు.. పురుగులన్నం వద్దని రోడ్లెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిగా.. సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. స్కీమ్‌లు లేవు గానీ.. ఎందులో చూసినా స్కామ్‌లేనని హరీశ్ రావు మండిపడ్డారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



కోనరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామనికి చెందిన గ్యాద పాక దీపిక సుమారు 20 మందితో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరారు..వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

# దీక్ష దివాస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



దీక్షా దివస్ సందర్భంగా వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి, బ్రిడ్జి వద్ద అమరవీల స్థూపానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ 2009 నవంబర్ 29 కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష వల్లే తెలంగాణ సాధ్యమైందని, 11 రోజులపాటు నిరవధిక నిరాహార దీక్ష చేసి, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారని, తెలంగాణ వచ్చిన అనంతరం పదేళ్లపాటు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని పోయి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని, రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. దీక్ష దివాస్ లో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, ముద్రకోల వెంకటేశం, నీలం శేఖర్, వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ రాజన్న సిరిసిల్ల

### - రాష్ట్ర కౌన్సిల్ సమావేశము మరియు ఎన్నికలు.

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**







తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం మరియు ఎన్నికలు గౌడ సంఘ భవనం వేములవాడ రాజన్న సిరిసిల్లలో రేపు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుంది ఈ సమావేశానికి రాష్ట్ర సంఘ గౌరవ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేడు అంజిరెడ్డి 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు రాష్ట్ర కౌన్సిలర్సు హాజరవుతున్నారు. విద్యా రంగ, ఉపాధ్యాయ వివిధ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. జిల్లాలోని రాష్ట్ర కౌన్సిలర్లు అందరూ విధిగా ఇటి సమావేశానికి హాజరుకుటకు కోరుతున్నాము.తదనంతరం రాష్ట్ర సంఘ ఎన్నికలు నిర్వహించబడతాయి. కృష్ణ ప్రసాద్ అధ్యక్షులు బోయన్న గారి నారాయణ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా.

## బోథ్ పట్టణ నాయకులతో సమావేశమైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29 బోథ్ మండల్ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



బోథ్ పట్టణ కాంగ్రెస్ నాయకులతో స్థానిక ఎన్నికలపై సమావేశమై చర్చించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని అందరూ సమన్వయంతో కలిసి బోథ్ పట్టణ సర్పంచ్ ను గెలిపించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 సిద్దిపేట్**



డిసెంబర్ 3 వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అక్కన్న పేట రోడ్డు వద్ద బహిరంగ సభ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .సభకు బద్రత ఏర్పాట్లు,వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ,పార్కింగ్ సౌకర్యం తదితర వాటిపై పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమంలో పై గౌరవ ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గంలో డిసెంబర్ మూడవ తేదీన పర్యటిస్తున్నారు.అందుకు సంబంధించిన బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది..సభకు అందరూ తరలిరావాలని కోరుతున్న ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు..ఈ ప్రాంత ఆకాంక్షలు ఇతర సమస్యలు నెరవేర్చే విధంగా ఈ పర్యటన ఉంటుంది..హుస్నాబాద్ నియోజకవర్గ నాలో జిల్లాలకు కేంద్రంగా ఉంది..హుస్నాబాద్ ప్రాంతాన్ని విద్యా, వైద్యం,పారిశ్రామికీకరణ ఉపాధి అవకాశాలు కల్పన,ఇరిగేషన్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి తో పాటు కేబినెట్ మంత్రులు అంతా వస్తున్నారు..హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలంతా పేరు నా విజ్ఞప్తి చేస్తున్న.. సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్న.

# రైతు ఆత్మహత్యలా గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**మేకార్తి దినపత్రిక నేరడిగొండ మండల్ నవంబర్ .29 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



నేరడిగొండ మండలం లోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సోలాంకి శ్రీకాంత్ అనే కౌలు రైతు గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు బుపేందర్ తో కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ వివరాలు మరియు తాను కౌలుకి తీసుకున్నా వ్యవసాయ పంట భూమిలో వేసిన పంటలకు అయినా ఖర్చుల పెట్టుబడి, దిగుబడులపై వారినుండి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది. వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అధిక,అత్యల్ప వర్షపాతలు నమోదు కావడంతో తాను ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనోవేదనకు గురై తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జి. ఓ .నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అయన అన్నారు.కుటుంబ యజమానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి.గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయశాఖవారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యాలు జరుగకుండా అవగాహనా సదస్సులు నిర్వహించాలి. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యలపై, ఆకు కూరగాయల సాగును ప్రోత్సహించే విదంగా మరియు నెలసరి ఆదాయం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు సంతోష్, బుపేందర్, ప్రమోద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.

# ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



గ్రామ పంచాయతీ ఎన్నికలు -2025 సందర్భంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయుటకు మరియు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు ముఖ్య సూచనలు.ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతి కొరకు సంబంధిత మండల తహశీల్దార్ కి దరఖాస్తు సమర్పించి, తప్పనిసరిగా అనుమతి పొందవలెను. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.నామినేషన్ల ఉపసంహరణ సమయంలో లేదా ఏకగ్రీవం కోసం ఎవరినైనా బెదిరించిన, ప్రలోభపెట్టిన లేదా ఏదైనా ఇతర మార్గాల ద్వారా బయపెట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ చర్యలు ఎన్నికల ప్రక్రియ యొక్క పవిత్రతను కాపాడటానికి మరియు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటానికి ఉద్దేశించబడినవి. పోటీ చేయు అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులు ఎన్నికల నియమాలను మరియు చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరడమైనది.

# పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

### - పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 ప్రతినిధి**



ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద పరిస్థితులైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.పెంట శ్రీనివాస్ అన్నారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కార్యకలాపాల క్యాలెండర్ ను అనుసరించి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి.పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ శ్రీ. పి.లక్ష్మణాచారి సమన్వయంతో శనివారం సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలపై లైంగిక నేరాల నివారణ, పోక్సో చట్టం కింద ఉన్న కఠిన శిక్షలు, బాధిత పిల్లల హక్కులు మరియు ఫిర్యాదు బాధ్యత వంటి అంశాలను వివరించారు. పిల్లలపై ఏ విధమైన వేధింపులనైనా సహించకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేలా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.ఆడెపు వేణు, శ్రీ.గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి.జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ శ్రీమతి.అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఓ కేంద్రాలను తనిఖీ

**మేకార్తి దినపత్రిక, కోనరావుపేట 29 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కోనరావుపేట మండలంలోని పలు ఆర్ఓ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. కోనరావుపేట మండలంలోని కొలనూరు, మల్కపేట, కోనరావుపేట ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను పరిశీలించారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, నోడల్ అధికారి భారతి, ఎంపీడీఓ స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

# కుల వాద చీకటి మీద వేసిన తొలి వెలుగు మహాత్మ జ్యోతిరావు పూలే

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు
- మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి

మేకార్తి దినపత్రిక నవంబర్ 29

గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి ఘన నివాళులర్పించారు జ్యోతీ బా పూలె సత్యశోధక సమాజం ఏర్పాటు చేయడంతో మహారాష్ట్రలో బ్రాహ్మణేతర ఉద్యమం ఒక నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకున్నది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిటికల్ బ్యూరో సభ్యులు మైస రాములు. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ. పీడిత ప్రజలలో, బాంబే కార్మిక వర్గంలోనూ, రైతాంగంలోనూ, పూనా లో ఆ చుట్టుపక్కల ఉన్న అంటరాని వారిలోనూ పూలే తన కృషిని కేంద్రీకరించాడు. ఆర్య దురాక్రమణదారులు స్థానిక రైతాంగాన్ని మోసగించి రైతు రాజైన బలి రాజు పాలనను ఓడించి బానిసలను కావించారు అన్న బహుళ ప్రాచుర్యం పొందిన జానపద కథ సాయంతో, జాతిపరమైన కుల వ్యవస్థ పుట్టుక సిద్ధాంతాన్ని వ్యాఖ్యానించి, సత్యశోధక్ సమాజ్ రైతాంగంతో సంబంధాలు ఏర్పరుచుకుంది. సత్యశోధక్ సమాజ్ బ్రాహ్మణ పురోహితులు చేసే పెళ్లి తంతును తిరస్కరించింది. స్త్రీల కోసం పాఠశాలలను, అనాథలైన స్త్రీలకు ఆశ్రమాన్ని ప్రారంభించింది. విధవలకు గుండ్లు గీయరాదని నిర్ణయించుకున్న మంగళుల సమ్మెకు నాయకత్వం వహించింది. అంటరాని వారి కోసం పాఠశాలలను ప్రారంభించింది. మంచి నీటి బావులను వారికి అందుబాటులోకి తెచ్చింది. పూలె మార్గదర్శకత్వంలో యన్ యం లోఖండే బాంబే జౌళి కార్మికుల మొట్టమొదటి సంస్కరణవాద సంస్థ 'మిల్ హాండ్స్ అసోసియేషన్'ను ఏర్పాటు చేశాడు. రైతాంగంలో ఆధునిక వ్యవసాయ వ్యాప్తి కోసం పూలే కృషి చేశాడు. కాల్వ నీరు ఉపయోగించరాదన్న మూఢ విశ్వాసానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఆయనే స్వయంగా, ప్రయోగాత్మకంగా



నీటిని సాగుకు ఉపయోగించి ఇతరులకు మార్గదర్శి అయ్యాడు. సహకార సంస్థలను ఏర్పాటు చేయడాన్ని ఆయన హృదయపూర్వకంగా సమర్థించాడు. నిజానికి సత్యశోధక్ సమాజ్ కార్యక్రమంలో అది ఒక ముఖ్యమైన అంశం. మొట్టమొదటిసారి పూలేనే మరాఠీ శూద్ర రైతాంగపు పునరుజ్జీవనానికి ప్రతీకగా శివాజీని ఉపయోగించాడు. మరాఠీ భాషలో విద్యాబోధన కోసం, పాలనా యంత్రాంగంలో వంశపారంపర్య పదవులు రద్దు కోసం ఆయన పోరాడాడు. పూలేకు ప్రజాస్వామిక దృక్పథం మరాఠీ జాతీయవాద అభినివేశం ఉన్నాయి. అవి ఆయన రైతాంగంతో నిలకడగా మైత్రి నెరపడానికి దోహదం చేశాయి. బ్రాహ్మణ వాద ఆధిపత్య కుల భావ జాలానికి వ్యతిరేకంగా జ్యోతి బా పూలే కొనసాగించిన కుల నిర్మూలన పోరాటం పరోక్షంగా వర్గ పోరాటమే ,భూస్వామ్య ,పెట్టుబడిదారి వర్గాలకువ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని ,కుల నిర్మూలనా పోరాటాన్ని కొనసాగించిన గొప్ప ఉద్యమ కారుడు జ్యోతిరావు పూలేకు జోహార్లు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకుడు బాకీ స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు, మైసూర్ స్వామి, గిల్క చందు, బెజ్జంకి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కవర్ సాంగ్ పోస్టర్ రిలీజ్ చేసిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లోని దాట్ల గ్రామానికి చెందిన అనపర్తి వీరన్న కుమారుడు అనపర్తి శ్రీ విరాట్ తో షార్ట్ ఫిలిం డైరెక్టర్ రంజిత్ బొప్పని మూవీ లో నుండి జాలాకారి అనే సాంగ్, కవర్ సాంగ్ గా తీయడం జరిగింది ఈ సాంగ్ పోస్టర్ను దంతాలపల్లి స్థానిక ఎస్సై పిల్లల రాజు చే ఓపెన్ చేయించడం జరిగింది. ఈ సాంగ్ షూటింగ్ దాట్ల, దంతాలపల్లి, తొర్రూరు, గ్రామాలలో తెరకెక్కించడం జరిగింది. ఈ వీడియో సాంగ్ నాచురల్ స్టార్స్ 143 అనే యూట్యూబ్ ఛానల్ లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు యూట్యూబ్ లో అప్లోడ్ చెయ్యడం జరుగుతుంది. కావున అందరూ ఈ యొక్క ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకోగలరని మా ఛానల్ ని సపోర్ట్ చేయగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.. ఈ సాంగ్ తీయడానికి సహకరించిన సెయింట్ మేరీ స్కూల్ యాజమాన్యానికి,ఫ్లవర్ షాప్స్ యజమానులకు, మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సాంగ్ లో నటించిన నటీనటులు హీరోగా అనపర్తి శ్రీ విరాట్ హిమజ హీరోయిన్ గా,అనపర్తి శ్రీహర్ష హీరో ఫ్రెండ్ గా, లుదియా హీరోయిన్ ఫ్రెండ్ గా, హీరోయిన్ ఫాదర్ గా అనపర్తి వీరన్న,మిగతా పిల్లలు ఫ్రెండ్స్ గా నటించడం జరిగింది. ఈ పోస్టర్ రిలీజ్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామారావు,కానిస్టేబుల్ ఆకుల గణేష్, కానిస్టేబుల్ లోకేష్,మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి,స్వాతి, పూజిత, తదితర సిబ్బంది,డ్రైవర్ సందీప్, మీడియా మిత్రులు ఆంధ్రప్రభ రిపోర్టర్ పంతం విజయందర్, మెగా 9టీవీ రిపోర్టర్ శ్రీనివాస చారీ,శ్యామ్,తదితరులు పాల్గొన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



దివ్యాంగులకు అవసరమైన పూర్తిస్థాయి సేవలందించేందుకు అన్ని విధాల చర్యల తీసుకుంటామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సంబురాలలో భాగంగా శుక్రవారం ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాదు లోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సెంటర్ లో ఉన్న 110 మంది దివ్యాంగులు ఉన్నారని, వారిలో అవసరమైన దివ్యాంగులకు కావలసిన స్పీచ్, ఫిజియో థెరపిల వంటి సౌకర్యాలను తప్పకుండా కల్పిస్తామని అన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు రావలసిన ఫింఛన్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరలోనే మంజూరయ్యేలా చూస్తామన్నారు. కేంద్రానికి ఎదురుగా అసౌకర్యవంతంగా ఉన్న రోడ్డును బాగుచేయించాలని దివ్యాంగుల తల్లిదండ్రులు తెలుపగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. పుట్టినరోజు జరుపుకున్న దివ్యాంగులతో కేక్ కట్ చేయించి వారికి అదనపు కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, స్థానిక వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలురవి, స్థానిక మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, డిపిఎం, ఎపిఎం, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

- గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. దీటైన అభ్యర్థులను పోటీలో దింపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ,ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని , మహిళలకు 2500, వడ్లకు 500 బోనస్, వృద్ధులకు 4000 పింఛను, విద్యార్థినులకు స్కూటీలు, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు,పూర్తిస్థాయిలో రుణమాఫీ,రైతుబంధు ఎకరాకు 15000 ఇలా కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన సంగతి ప్రజలలోకి తీసుకువెళ్లాలని అన్నారు. మిగతా పంచాయతీ నుంచి వచ్చిన వారు కూడా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల రాష్ట్రపతి నిలయం సందర్శన

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారం పరిధిలోని భారత రాష్ట్రపతి నిలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు ఫీల్డ్ వర్క్ లో భాగంగా సందర్శించారు. అధ్యాపకురాలు డా. షేక్ హసీనా,జూనియర్ అసిస్టెంట్ ఈ.లత ఆధ్వర్యంలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న జర్నలిజం విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్రపతి నిలయంతో పాటు సముదాయంలోని ఇతర భవనాలు, కిచెన్ టన్నెల్, ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి కళాకారుల ప్రదర్శన లు తిలకించారు., శిల్పకళ,నృత్య కళ,హస్తకళ,చిత్రకళలు, ఫోటో గ్యాలరీ, వస్తు ప్రదర్శనశాల, కేంద్ర సాహిత్య అకాడమీ పుస్తక ప్రదర్శన, ఇన్క్రెడిబుల్ ఇండియా టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన 3డి వి ఎఫ్ ఎక్స్ మూవీ, పురాతన చేదా బావి, పచ్చని గార్డెన్స్, కొబ్బరి తోటలు, హెర్బల్ ప్లాంట్స్,తో పాటు సాంప్రదాయ సంస్కృతిక కళలు మరియు 1999 నుండి 2015 వరకు రాష్ట్రపతి ఉపయోగించిన కారు,బగ్గి,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి ప్రాంతీయ ఆహార పదార్థాల స్టాల్స్ పరిశీలిఃచారు. కేంద్ర బలగాల బందోబస్తులో తెలంగాణ రాష్ట్ర పోలీస్ సహకారంతో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం గమనార్హం. సందర్శకులతో వివిధ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సందర్శించారు. నవంబర్ 28 శుక్రవారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 26 వేల మంది సందర్శకులు ఒక్క రోజులోనే సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిజం విద్యార్థులు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్. వెల్దండ నిత్యానందరావు,రిజిస్ట్రార్ డాక్టర్. కోట్ల హనుమంతరావు,హెచ్ఓడి పద్మప్రియకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన శాభాష్ పల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

- పలువురు మాజీ ఉప సర్పంచులు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం శాభాష్ పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అభిమన్యు యాదవ్ ,మాజీ ఉప సర్పంచ్ లు తిరుపతి యాదవ్,లింగ మల్లేష్,నాంపల్లి పండుగ,నాయకులు చంద్రగిరి మల్లేష్,అర్జున్ యాదవ్ ,శివ యాదవ్,జలంధర్,దేవయ్య,నాగరాజు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు స్వాగతించారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ ప్రదీప్, తదితరులు ఉన్నారు

# బలవంతపు చేరికాలు మానుకోవాలి

- అధికారాన్ని దుర్వినియోగం చేస్తే సహించబోము
- మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడే ఉంటాం మాజీ సర్పంచ్, గ్రామ పటేళ్లు
- కట్టర్ బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా కాంగ్రెస్ లో చేర్చడం సిగ్గు చేటు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

మేకార్తి దినపత్రిక .నేరడిగొండ మండల్ నవంబర్.29 ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



నెరడిగొండ మండలంలోని నాగ మల్యాల్ తాజా మాజీ సర్పంచ్ భీముడు, నారాయణ, గ్రామ పటేళ్లు గంగారాం, తోట గంగాధర్, గంగారాం లను కాంగ్రెస్ పార్టీలో బలవంతంగా చేర్చారని మాజీ సర్పంచ్ భీముడు అన్నారు. మేము ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడే ఉంటామని తేల్చిచెప్పారు. మమ్మల్ని బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారని అన్నారు. ఈ సందర్భంగా చేరిన వారు తిరిగి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల ఓటమిని ఒప్పుకుంటూ బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ లను పటేళ్లను బలవంతంగా కాంగ్రెస్ లో చేరికలు చేసుకుంటుందని అన్నారు. అధికారం ఉంది కదా అని మా నాయకులను బలవంతం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, సోమేశ్, ఆత్మరాం, కైలాష్, ఇందల్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# దమ్మనపేట సర్పంచ్ గా నన్ను ఎన్నుకోండి

- ఆకుల మురళిమోహన్ గౌడ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 29 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజకీయం లో అనుభవం ఉన్నవాన్ని మంచి ఏదో, చెడు ఏదో...అభివృద్ధి ఏదో,పాలించడం ఏదో, పాలు పంచుకోవడం ఏదో...తెలిసిన వాన్ని... ఖద్దరు చొక్కా వేసుకొని ఓటు అడిగే తత్వం కాదు... మీలో కలిసి ఉంటా...మీ హక్కుల కోసం పోరాడుతా...పాలకులు మీరే...నేను మీ సేవకుడిని మాత్రమే...నాకు ఓటు వేసి...నన్ను గెలిపించండి అని చెప్పను...మిమ్మల్ని మీరు గెలిపించుకోండి అని చెప్తున్నా...ఇన్నాళ్లు మీ మధ్యనే ఉన్నాను...ఇక మన గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్నా...ప్రేమతో నన్ను ఆశీర్వదించి మన గ్రామ సర్పంచ్ గా నాకు బాధ్యతలు ఇస్తారని ఆశిస్తున్నా...మీ ఆకుల మురళీమోహన్ గౌడ్

# మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ను కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 29 గంభీరావుపేట మండల రిపోర్టర్



ఈరోజు సిరిసిల్లలో మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ గారిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ స్థానిక సంస్థ ఎన్నికల గురించి వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది మరియు గ్రామ సమస్యలు వారికి వివరించడం జరిగింది వీరి వెంట ముస్తఫా నగర్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**- పాత్రికేయుడు షఫీ కి 50,000 ఆర్థిక సాయం అందించిన మంత్రి అడ్లూరి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 29

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు. ఆసుపత్రి బిల్లు ను కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను



అండగా ఉంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పాత్రికేయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సీనియర్ పాత్రికేయులు పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్, ప్రదీప్, వంశీ, రాజేష్, నారాయణరెడ్డి, మారుతి, లక్ష్మణ్, సామ మహేష్, సట్ట శ్రీనివాస్ ఫజల్, ఇక్రమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండల పరిధిలోని పలు శుభాకార్యలకు మరియు పరామర్శల్లో పాల్గొన్న సీనియర్ మాజీ సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



పెనుబల్లి మండలం వీఎం బంజార్ కి చెందిన వంగ గిరిజాపతి పెద్ద కుమారుడు వంగ షణ్ముఖ్ నీ పరామర్శించటం జరిగింది అలాగే బేడా బుడగ జంగాల కాలనిలో ఇటీవలే వివాహం చేసుకున్న తురపాటి జగన్నాధం రాధ పెద్ద కుమారుడు సాయి కుమార్ శ్రావణి నీ అక్షింతలు వేసి ఆశీర్వదించటం జరిగింది మరియు కొడపల్లి భాషయా అనారోగ్యం తో భాధపడుతుండగా అట్టి విష్యం తెలుసుకొని పరామర్శించటం జరిగింది కార్యక్రమం లో కనగాల వెంకట్రావు వినీల్ బాబు చెక్కిలాల మోహన్ రావు యస్ కె గౌస్ కోట ప్రభాకర్ వంగ గిరిజపతి బాబురావు మల్లెల శ్రీను పొట్లపల్లి వెంకటేశ్వరావు తావు నాయక్ సింగిశాల తిరుపతయ్య వంగ చిన్నపండు మరకాల చంటి మరకాల వెంకీ మల్లెల సతీష్ తడికమల్ల తతారావు కాకటి ప్రకాష్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు కర్యకర్తలు అభిమానులు పాల్గొనటం జరిగింది

# అలుగునూర్‌కు చెందిన తొర్తి నవీన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామానికి చెందిన తొర్తి చంద్రయ్య కుమారుడు తొర్తి నవీన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం నుండి డాక్టరేట్ ప్రదానంట్కుంది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఆంగ్ల విభాగ అధిపతి ఆచార్య సవీన్ సౌద మార్గదర్శకత్వంలో, నవీన్ 'డయాస్పోరిక్ అంశాలు మరియు భావజాలం అమితవ్ ఘోష్, రోహింటన్ మిస్త్రీ, అమిత్ చౌధురి ఎంపిక చేసిన రచనల్లో విశ్లేషణ' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం నవీన్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన నవీన్ కృషి, పట్టుదలతో అత్యున్నత విద్యను సాధించడంపై కుటుంబ సభ్యులు, సహచర అధ్యాపకులు, స్నేహితులు, అలుగునూర్ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు భేష్ - మెజిస్ట్రేట్ రాజమల్లు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి

**- నిరాశ్రయులకు నేతాజీ యువజన సంఘం సాయం**
**- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ**

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



పాల్వంచ: సమాజ హితం కోసం తపిస్తున్న నేతాజీ యువజన సంఘం సేవలు భేష్ అని కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మతల్లి దేవాలయం, సి కాలనీ గేట్, పాల్వంచ బస్టాండ్, తదితర ప్రాంతాలలోని నిరాశ్రయులకు రగ్గులు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా ప్రతి ఏటా చలి కాలంలో రోడ్డు పక్కన ఉంటున్న నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత తమ పరిసర ప్రాంతంలోని అభాగ్యులకు తమ సహాయాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, నేతాజీ యువజన సంఘం సభ్యులు ఏవి రాఘవులు, అబ్దుల్ రజాక్, జిల్లేపల్లి స్టాలిన్, సయ్యద్ అక్బర్, ఎండి బాబర్, ఓం ప్రకాష్,ముగిది శ్రీరామ్, ఏం సంతోష్, చిమ్మి నాయుడు, దుర్గాప్రసాద్, ఏరువా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 29




మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డీసీసీ కార్యాలయం సహా పలు కేంద్రాలలో శుక్రవారంకాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమాలకు కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు. నగర అధ్యక్షురాలు వెన్నెం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. వెనుకబడిన వర్గాల సాధికారతకు పూలే చూపిన మార్గం నేటికీ ఆదర్శమని వారు పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు..

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 29




సంగారెడ్డి జిల్లా లో మొదటిదశ స్థానిక ఎన్నికలకు నామినేషన్స్ ప్రారంభమైన వేల, జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా జరుగేలా చూడాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నామినేషన్స్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో మార్క్ చేసి, ఎవ్వరిని లోపలికి అనుమతించకూడదని, నామినేషన్స్ సమర్పించే అభ్యర్థులను ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతించాలని అన్నారు. అభ్యర్థి వెంబడి ముగ్గురు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, క్రికెట్ కిట్స్ వంటివి పంపిణీ చేసి, ఓటర్లను మభ్యపెట్టిన, ప్రలోభాలకు గురిచేసినట్లు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రశాంత వాతావరణాన్ని ప్రభావితం చేసే విధంగా ఇతర వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా సామాజిక మాద్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఫార్వార్డ్ మెసేజ్ చేసినా, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించినా.. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

# నందిగామ వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనుల పరిశీలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



నందిగామ పట్టణంలోని నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో నూతనంగా చేపడుతున్న వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలు మరియు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వంద పడకల ఆసుపత్రి ఎంతో దోహదపడుతుందని తెలిపారు ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం ద్వారా నందిగామ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు కూడా సమానంగా వైద్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు పనులలో ఎలాంటి నిర్లక్ష్యం తలెత్తకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇతర వైద్యాధికారులు కూటమి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల అవగాహన సదస్సు

**- గంభీరావుపేట్ ఎస్ ఐ సి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో**



మేకార్తి దినపత్రిక, నవంబర్ 29 గంభీరావుపేట మండల్ రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కొత్తపల్లి గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ ఎలక్షన్లపై అవగాహన సదస్సు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎస్సై నిర్వహించారు శాంతియుతంగా ఎలక్షన్స్ జరపాలని ఎలాంటి కొట్లాటలు గొడవలు గాని చోటు చేసుకోవద్దని ఒకవేళ చోటు చేసుకుంటే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని లీడర్లకు ప్రజలకు ఎస్ఐ తెలిపారు

# తాళ్లగుమ్మూరు బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మడి కృష్ణవేణి నామినేషన్.

మేకార్తి దినపత్రిక నవంబర్ 29

గ్రామ ప్రజల కష్టాలలో సైతం తోడుంటా గుమ్మడి కృష్ణవేణి



బూర్గంపహాడ్: భద్రాది కొత్తగూడెం జిల్లా బర్గంపహాడ్ మండలం తాళ్ల గోమ్మూరు బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మడి కృష్ణవేణి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి కృష్ణవేణి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, శుద్ధి నీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తానని నిను చేసిన మంచి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా సర్పంచ్ గా గెలిచి సేవ చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.నామినేషన్ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముష్టిబండ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఐ ఐ ఎఫ్ ఎల్ సమస్త ఫైనాన్స్ లిమిటెడ్ ,డివిజనల్ మేనేజర్ మీసాల నాగేంద్రబాబు, బ్రాంచ్ మేనేజర్ పిట్టల ఉపేందర్, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ కుందుల ప్రవీణ్ సత్తుపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగుల పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ భద్రపరచుకోవడం కొరకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేస్తామని విద్యార్థులందరూ శ్రద్ధతో బాగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము.బ్యాగులు పంపిణీ చేసిన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల కృతజ్ఞతలు తెలియజేశారు

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం చేసిన.. ఆర్.ఎం.పి మండల అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ..

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఆర్.ఎం.పి ఉమ్మడి జిల్లా మరియు మండల అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ శుక్రవారం రోజు ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులు షబ్బీర్ ఎన్నుకోగా వారిని ఆర్.ఎం.పి మండల అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ సన్మానించారు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోజిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గాండ్ల రవి, తోపాటు, శ్రీనివాస్ గౌడ్, దండవేని నర్సింలు, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు

# పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలపై జిల్లా ప్రత్యేక బృందం సమగ్ర తనిఖీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం సమగ్రంగా తనిఖీ చేసింది. నోడల్ అధికారి వోదెల పార్థసారథి ఆధ్వర్యంలో, టీం సభ్యుడు తాటిపెల్లి చైతన్య, హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి సమక్షంలో ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఉదయం ప్రార్థన సమయం నుంచి సాయంత్రం పాఠశాల ముగింపు వరకు జరిగిన ఈ తనిఖీలో ఉపాధ్యాయుల బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతి, పాఠశాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అదనంగా ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్, బోధనాభ్యాసన సామాగ్రి, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్, అలైన్‌మెంట్ రికార్డులు మరియు ఫార్మాటివ్, సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలను కూడ పరిశీలించారు. విద్యార్థుల చదువుతోపాటు ఆటలు, పాటలు, స్కిట్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పనితీరును కూడా టీం సవివరంగా ఆరా తీసింది. మొత్తం పాఠశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన టీమ్, భవిష్యత్‌లో మరింత మెరుగైన ఫలితాల కోసం కొన్ని సూచనలు, మార్గదర్శకాలు అందజేసింది.

# 108 ఎమర్జెన్సీ సేవ 102 అమ్మఒడి సేవ

**- ఎమర్జెన్సీ సమయంలో తల్లి శిశువుల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న జీవనదాయిని**

మేకార్తి దినపత్రిక నవంబర్ 29



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామం రాత్రి పూట పడ్డ ఒక్క ఫోన్ కాల్‌తో ఓ గర్భిణీ స్త్రీ ప్రాణాల్ని రక్షించగలిగే సేవ ఉందంటే అది జి వి కె ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అంబులెన్స్ సేవ. ఈ సేవ అన్ని ప్రాంతాలలో అత్యవసరమైన ప్రతి ఒక్కరికి ఆపన్న హస్తం లా నేనున్నాను అంటూ కుయ్ కుయ్ కుయ్ అంటూ చేరుతుంది అర్ధరాత్రి గ్రామంలో మొదలైన కథ పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామంలోని కృష్ణవేణి రాత్రి పూట అకస్మాత్తుగా ప్రసవ వేదన మొదలైంది. తల్లి, అత్తలు ఆతురతగా ఆందోళన చెందుతుండగానే, సమీప బంధువులూ రవాణా కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఎక్కడా వాహనం అందుబాటులోకి రాలేదు. వర్షం కురుస్తున్న రోడ్లపై ప్రయాణం కూడా ప్రమాదకరంగా కనిపించింది. ఇదంతా చూస్తూ ఆ కుటుంబం చివరి ఆశగా 108 కు కాల్ చేసారు.కాల్ రిజిస్టర్ అయిన 10 నుండి 15 నిమిషాల్లోనే అంబులెన్స్ గ్రామం చేరింది. వాహనం చేరడమే కుటుంబానికి ధైర్యం. పైలట్ ఖాజా,ఈఎంటి మెహమూద్ తక్షణమే గర్భిణీని సురక్షితంగా అంబులెన్స్ ఎక్కించి,ఎమర్జెన్సీ కేర్ టెక్నీషియన్ ప్రతీ క్షణం ఆమె పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఆసుపత్రికి ప్రయాణం ప్రారంభమైంది.లోపల ఆక్సిజన్,ప్రాథమిక వైద్య పరికరాలు,అత్యవసర చికిత్సా సామగ్రి అన్నీ సిద్ధంగా ఉన్నాయి.కృష్ణవేణి పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రికి సమయానికి చేరడంతో చికిత్స త్వరగా అందింది. కొద్ది గంటల్లోనే ఆరోగ్యవంతమైన మగ బిడ్డకు జన్మనిచ్చింది. కుటుంబం సంతోషంలో మునిగి పోయింది.లిసేవ ఇక్కడితో ఆగలేదులితల్లి శిశువును ఇంటి వరకు ఉచితంగా చేర్చిన 102 అమ్మఒడి ప్రసవం అనంతరం తల్లి మరియు శిశువును తిరిగి ఇంటిదగ్గరకు ఉచితంగా చేర్చే ఏకైక సేవ 102 అమ్మఒడి. ప్రయాణంలో చిన్నారికి సురక్షిత వాతావరణం, తల్లి కోసం సౌకర్యం అన్నీ అంబులెన్స్ సిబ్బంది చూసుకున్నారు. వారికి ఎటువంటి కష్టం కలగకుండా ఇంటివద్దకు చేర్చారు. శిశువు ఆరోగ్యానికి టీకాలు 102 అంబులెన్స్ బాధ్యతగా తీసుకున్న సేవ :జననం తర్వాత శిశువులకు తప్పనిసరిగా ఇవ్వాల్సిన టీకాలు ఏవి, ఎప్పుడు వేయాలి అనే వివరాలు డాక్టర్స్ కుటుంబానికి వివరించారు. శిశువు టీకా షెడ్యూల్ ప్రకారం మళ్లీ ఉచిత రవాణాతో ఆసుపత్రికే తీసుకెళ్లేందుకు కూడా 102 అమ్మఒడి సేవ సిద్ధంగా ఉండటం ఆ కుటుంబానికి చాలా ఆప్యాయత కలిగించింది.గ్రామీణ ఆరోగ్యంలో కొత్త అధ్యాయం :తల్లిమరణ రేటు, శిశువుల మరణాలు అధికంగా ఉన్న కాలం గతమైపోయింది. ఇప్పుడు అత్యవసర వైద్య అవసరం వచ్చినపుడు ఒక కాల్‌తో గ్రామం గుమ్మానికి అంబులెన్స్ చేరుతుంది. ఇదే 108 ఎమర్జెన్సీ సేవ మరియు 102 అమ్మఒడి సేవ ప్రజలకు అందిస్తున్న నిజమైన ఉపశమనం. 108,102 వనపర్తి జిల్లా అధికారి మెహబూబ్ మాట్లాడుతూ :కుటుంబాలెందరిలో ఆశ అంబులెన్సుపై ఉన్న నమ్మకం.సుమలత కుటుంబం మాత్రమే కాదు%ఔ% ప్రతిరోజూ వందల కుటుంబాలు ఈ సేవ వల్ల కాపాడబడుతున్నాయి. రవాణా, ఖర్చు, భయం ం ఇవన్నింటినీ తొలగించి, ఆరోగ్య సేవను ప్రతి ఇంటి దాకా తీసుకెళ్లడమే ఈ సేవ యొక్క మహోన్నత లక్ష్యం అని, ఇంకా వారి మాటల్లో ఇది ఉచిత సేవ అని , మానవసేవే మాధవ సేవ ఇలాంటి సేవ చేయడానికి జి వి కె ఈ ఎం ఆర్ ఐ సంస్థను ఎన్నుకున్నందుకు అందులో మేము వర్క్ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సేవ తమకు ఎంతగానో ఆత్మ సంతృప్తిని కలిగించిందని చెప్పారు.

# బిజెపి సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిపిస్తే కేంద్రం నుండి పది లక్షల నిధులు మంజూరు

మేకార్తి దినపత్రిక నవంబర్ 29

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మండల బిజెపి గ్రామీణ అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి ఎన్నికల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిద్దిపేట బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామగోపాల్ రెడ్డి హుస్నాబాద్ ఎన్నికల ఇన్చార్జి లక్కీరెడ్డి తిరుమల ముఖ్య అతిథిగహాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి మాజి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రెండు సంవత్సరాలనుండి నుండి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి మూడు వేలకోట్ల నిధుల సమయం అయిపోతుందని ఉద్దేశముతో ఆట్టి నిధులను రాబట్టడానికి మాత్రమే గ్రామపంచాయతీ ఎన్నికలు ఆగమేఘాలమీద నిర్వహిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణలోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి పారిశుధ్యం కుంటుబడిందని ఏనాడు రాష్ట్రప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కేంద్ర బండి సంజయ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంచే నిధులు సిద్దిపేట హుస్నాబాద్ హైవే రోడ్డు మరియు



గ్రామీణ ప్రాంతాలలో డబల్ రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. బిజెపి కేంద్రంలో ఏర్పాటయిన నాటి నుండి ఉచితంగా పేద ప్రజలకు బియ్యం అందిస్తుందని, అందులో కేజీకి 35 రూపాయలకు గాను 33 రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేవలం రెండు రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు గ్రామాలలోవైకుంఠధామాలు నిర్మించిందని తెలిపారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థులను ప్రతి గ్రామంలో ప్రతి తండాలో ప్రతి గ్రామపంచాయతీలో బరిలో నిలుస్తారని ఏకగ్రీవంగా బిజెపి అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరి చేయిస్తారని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామాలలో బిజెపి సర్పంచ్ అభ్యర్థులను ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వెల్దండి రాజేంద్రప్రసాద్ బొమ్మగాని సతీష్ కుంట మల్లయ్య పూదరి కిష్టయ్య బైరి అరుణ్ శ్రీనివాస్ వెల్లి శ్రీనివాస్ ఇటికాల కుమారస్వామి కొలిపాక కిరణ్ పిట్టల సంతోష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ కబడ్డీ కోల్ ఇండియా సింగరేణి

**- ఎస్.ఈ.సి.ఎల్ 70 పాయింట్స్ తో గెలుపు**
**- కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు లీగ్ కమ్ నాకౌట్ ప్రారంభించిన డైరక్టర్ ఆపరేషన్స్**
**- ఎల్.వి.సూర్యనారాయణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షత వహించిన కబడ్డీ**
**- క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తి తో సమానముగా స్వీకరించాలి**

మేకార్తి దినపత్రిక నవంబర్ 29

సింగరేణి:కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు ఈ రోజు నుండి 3 రోజులపాటు అనగా 28 నవంబర్ నుండి 30 నవంబర్ తారీఖులలో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటలు (లీగ్ కమ్ నాకౌట్) ప్రారంభం అయ్యాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షత వహించిన ఈ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ విశిష్ట అతిధులుగా డైరక్టర్ పి%ఽ%పి వెంకటేశ్వర్లు, డైరక్టర్ ఈ%ఽ%ఎం ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ లు విచ్చేశారు. ముందుగా పాఠశాలల విద్యార్థుల స్కౌట్స్ కలర్ పార్టీ వారు అతిధులని వేదిక వద్దకు తీసుకొని రాగా,ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ముఖ్య అతిథి సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేసి, బెలూన్ లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య విశిష్ట అతిధులు ప్రారంభ ఉపన్యాసం లో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను (లీగ్ కమ్ నాకౌట్) సింగరేణి కొత్తగూడెం ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానముగా తీసుకోవాలని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 8 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్, డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు ఎటువంటి గాయాలు తగలకుండా జాగ్రతలు తీసుకుంటూ, స్నేహభావం తో ఈ 3



రోజుల కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.మొదటి రోజు ఆటల పోటీల వివరాలు మొదటి మ్యాచ్ ఎస్.సి.సి.ఎల్ (సింగరేణి) 85 వీఎస్ బి.సి.సి.ఎల్ (15) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.సి.సి.ఎల్ (సింగరేణి) 85 పాయింట్స్ తో గెలుపొందింది. రెండవ మ్యాచ్ : ఎస్.ఈ.సి.ఎల్ (36) వీఎస్ ఈ.సి.ఎల్ (25) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.ఈ.సి.ఎల్ (36) పాయింట్స్ తో గెలుపొందింది.మూడవ మ్యాచ్ : డబ్ల్యూ.సి.ఎల్ (44) వీఎస్ సి.సి.ఎల్ (12) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో డబ్ల్యూ.సి.ఎల్ (44) పాయింట్స్ తో గెలుపొందింది.నాలుగవ మ్యాచ్ : ఎన్.సి.ఎల్ (39) వీఎస్ ఈ.సి.ఎల్ (33) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎన్.సి.ఎల్ (39) పాయింట్స్ తో గెలుపొందింది. 5. ఎస్.సి.సి.ఎల్ (సింగరేణి) 58 వీఎస్ సి.సి.ఎల్ (05) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.సి.సి.ఎల్ (సింగరేణి) 58 పాయింట్స్ తో గెలుపొందింది. లాస్ట్ మ్యాచ్ ఎస్.ఈ.సి.ఎల్ (70) వీఎస్ ఎం.సి.ఎల్ (22) కబడ్డీ మ్యాచ్ నిర్వహించగా అందులో ఎస్.ఈ.సి.ఎల్ (70) పాయింట్స్ తో గెలుపొందింది.జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్( పి%ఽ%పి) వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ%ఽ%ఎం) ఎం.తిరుమల రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఽ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ ఆఫీసర్ కే.సునీల్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%ఽ%పిసి, ఈ%ఽ%ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ఏసీబీ దాడులు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

సంగారెడ్డి జిల్లా లో ఏసీబీ చిక్కిన అనకాపల్లి మండలం మారేడు పూడి,అక్కిరెడ్డిపాలెం విఆర్ఓ సంబంధిత బాధితుడు ఫిర్యాదు మేరకు నిఘవేసిన ఏసీబీ అధికారులు అక్కిరెడ్డిపాలెం గ్రామం లో సాలాపు శ్రీను కు చెందిన వ్యవసాయ భూమి మ్యుటేషన్ కొరకు 30 వేల లంచం డిమాండ్ చేసిన సూర్యనారాయణ. అక్కిరెడ్డిపాలెం ఇంచార్జ్ విఆర్ఓగా పనిచేస్తున్న సూర్యనారాయణ 20000 రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు తెలిపారు.



# మద్యం పట్టివేత-ఇద్దరిపై కేసు నమోదు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**



సంగారెడ్డి జిల్లా లోని అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామంలోని పలు దుకాణాలపై అల్లాదుర్గం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం పట్టుబడింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఏలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. ఇద్దరు దుకాణదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మండల సరిహద్దుల వద్ద అధికారులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు పెనుబల్లి మండలం లోని ముత్తగూడెం వద్ద ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం లో అధికారులు చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు ఈ చెక్ పోస్ట్ ను కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎమ్ పి డి ఓ అన్నపూర్ణ చెక్ పోస్ట్ ల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు పోలీస్ సిబ్బంది తెలంగాణ రాష్ట్రం లోకి ప్రవేశిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు ఎన్నికల నిబంధనను పాటిస్తూ రాకపోకలను సాగించాలని సూచించారు



# విద్యార్థినిల భద్రతపై విద్యసంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు:జిల్లా షీ టీమ్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంద్రశిస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ / ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం రోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి , వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్ కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# బెల్టు షాపులు నడిపిన ఎలక్షన్ నియమావళి ని ఉల్లంఘున చేసిన కేసులు నమోదు చేస్తాం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

సంగారెడ్డి రూలర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు నడిపిన ఎన్నికల నియమావళి ని ఉల్లంఘున చేసిన కేసులు నమోదు చేస్తామని సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు అయ్యేంతవరకు బెల్టు షాపులు ఎవ్వరు నడపకూడదని ఎవరు నడిపిన తాసిల్దార్ ముందు బైండోవర్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఎన్నికల నియామావళి పాటించాలని 50 వేల రూపాయలకు మించి నగదును తీసుకువెళ్లకూడదని హెచ్చరించారు. ర్యాలీ లకు ఫంక్షన్స్ లకు పర్మిషన్ తీసుకోవాలి అని అన్నారు .



# కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు...!

**- బీజేపీ అభ్యర్థులను గెలిపించండి**
**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహులతో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా నగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్, తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు, వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారని తెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20 వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోదీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని



తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేల కు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం లో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు.అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చాడ అనితా రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్, రామిడి మహేందర్ రెడ్డి, బండి స్వామి,ఉప్పునూటి సాగర్, జంగ సునీల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న సీఎం రేవంత్ రెడ్డి పర్యటించే హెలీప్యాడ్ సభాస్థలి పరిశీలన..!

**- సర్పంచ్ అభ్యర్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు.**
**- స్వచ్ఛందంగా ఎన్నికలలో పాల్గొనండి.**
**- విజయ్ కుమార్ సిద్దిపేట పోలీస్ కమిషనర్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

డిసెంబర్ 3 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని స్థూపం ఏనె వద్ద సభాస్థలిని, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఎక్కడికి అక్కడ నిలిపి ప్రజలను సభాస్థలికి చేర్చే విధంగా కృషి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో సర్పంచ్ పదవులను వేలంపాట వేస్తున్నారని సమాచారం అందుతున్నాయని, అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అందరూ స్వచ్ఛందంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొని పోటీ చేసే అర్హత ఉందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏసిపి సదానందం, సీఐ కె.శ్రీనివాస్, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కుమ్మర శాలివాహన నూతన కమిటీలు ఏకగ్రీవం ఎన్నిక

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు. ప్రధాన కార్యదర్శి దయానంద పిలుపుమేరకు పెబ్బేరు మండలం తిప్పాయపల్లి. చిన్న గుమ్మడం. గ్రామలలో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తిప్పాయపల్లి,చిన్న గుమ్మడం గ్రామల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. తిప్పాయపల్లి.నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. ఏ .లక్ష్మన్న గ్రామ అధ్యక్షుడిగా,ఏ.బాలరాజు. ఉపాధ్యక్షులుగా, కాశన్న.. ప్రధాన కార్యదర్శిగా,ఏ.రామకృష్ణ, కోశాధికారిగా,ఏ శ్రీనివాసులు,సోషల్ మీడియా ఇన్చార్జి,గోపాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న గుమ్మడం.నూతన గౌరవ అధ్యక్షుడు,బి వెంకటయ్,అధ్యక్షుడు బి.బాలస్వామి,ఉపాధ్యక్షుడు రాముడు,ప్రధాన కార్యదర్శి. బి . నాగరాజు. కోశాధికారి. బి.రాజు. సోషల్ మీడియా. మహేష్. ఏకగ్రీవంగా అనుకున్నారు. వారు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్న కుమ్మర్లను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మనమందరం కలిసి పోరాటం చేద్దాం. రాజకీయాలలో సర్పంచు. ఎంపీటీసీలకు పోటీ చేసి గెలిసి.మన కుమ్మర ఐక్యతతొ . ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్దాం కుమ్మర్లు ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు యూత్ అధ్యక్షుడు సూర్యవంశం సురేష్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం.నాగన్న. మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు



# థాయిలాండ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో మనోళ్ల దుమ్మురేపు

**- 600 డబుల్స్‌లో రన్నరప్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గడ్డం కేశవమూర్తి జంట**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 29**

థాయిలాండ్ దేశంలోని పట్టాయా మహానగరంలో జరిగిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సవాస్ ది కప్ 2025 టోర్నీలో హనుమకొండకు చెందిన వెటరన్ షటిల్ క్రీడాకారులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవమూర్తి తమ ప్రతిభను చాటుతూ రన్నరప్‌గా నిలిచారు.ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొన్నారు. 600 డబుల్స్ విభాగంలో ప్రదర్శనలతో ఆకట్టుకున్న ప్రభాకర్ కేశవమూర్తి జంట చైనా, మలేషియా క్రీడాకారులపై వరుస విజయాలు సాధించారు.అయితే నిర్వాహక దేశం థాయిలాండ్ జట్టుతో జరిగిన టైటిల్ పోరులో నువ్వా నేనా అన్నట్లుగా కఠిన పోటీ జరిగి చివరికి రన్నరప్‌గా నిలిచారు. జట్టు మేనేజర్ ముచ్చ రాజిరెడ్డి అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత ఈ విజయానికి బలమని క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. థాయ్ చైనీస్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోర్నే దబ్బరాన్సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నీ ఎంతో ప్రతిష్టాత్మకంగా, అద్భుత ఏర్పాట్ల మధ్య సాగింది. అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటిన వీరి విజయంపై వరంగల్ క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.




**తోటి క్రీడాకారుల ఘన సన్మానం**

అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటిన వీరిని శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో తోటి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, బొకేలు అందిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు సుధాకర్, మార్త శ్రీధర్, పూతాటి రవి, కొత్తగట్టు శివ, పూసల సంతోష్, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, చదలవాడ నితిన్, చింతాకుల ప్రభాకర్, రోహన్ సింగ్, శివ, దుస్స వినయ్, పీసు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయ్, వైపీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు ప్రభాకర్ రెడ్డి, కేశవమూర్తి మాట్లాడుతూ

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com